## గ్రామాలను అభివృద్ధి చేస్తా: జడ్పీ చైర్‌పర్సన్



జడ్పీ చైర్‌పర్సన్ సునీతారెడ్డిని కలిసిన మండల నాయకులు

బంట్వారం, జూన్ 28: మారుమూల గ్రామాల అభివృద్ధికి తనవంతుగా నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తానని జడ్పీ చైర్‌పర్సన్ సునీతా మహేందర్ రెడ్డి పేర్కొన్నారు.. బంట్వారం మండలంలోని పలువురు నాయకులు శుక్రవారం ఆమె నివాసంలో కలిసి సీసీ రోడ్ల నిర్మాణానికి వినతి పత్రాలు అందజేశారు.. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తాను ఉన్నన్ని రోజులు గ్రామాల అభివృద్ధికి తన వంతుగా పనిచేస్తానని చెప్పారు. జడ్పీ పరిధిలో ఉన్న నిధులను కేటాయించి పనులు పూర్తిచేసేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు యాదగిరి, రంగారెడ్డి, మోహన్ రెడ్డి, శాఖం నర్సింహులు, సుదర్శన్ పాల్గొన్నారు

## స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌కు ఆహ్వానం



కులకచర్ల, జూన్ 28 : దోమ మండలం బ్రాహ్మణ్‌పల్లి గ్రామంలో ఈ నెల 30న నిర్వహించ తలపెట్టిన అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి హాజరుకావాలని తెలంగాణ దళిత సంఘం నాయకులు, కులకచర్ల పీఏసీఎస్ చైర్మన్ కనకం మొగులయ్య, కులకచర్ల మండల దళిత యువశక్తి యువజన సంఘం అధ్యక్షుడు కర్రె భరత్‌కుమార్ రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌ను కలిసి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ్‌పల్లి గ్రామ అంబేద్కర్ సంఘం నాయకులు రఘురాం, వెంకటయ్య, సాయిబాబు, లక్ష్మణ్, ఎల్లయ్య, నర్సింహులు, వెంకటయ్య, ప్రభు, ఆనందం తదితరులు పాల్గొన్నారు.

## కోరం లేక మండల సమావేశం వాయిదా




సమావేశాన్ని వాయిదా వేస్తున్నట్లు ప్రకటిస్తున్న ఎంపీపీ అనురాధ

పెద్దేముల్, జూన్ 28 : కోరం లేక మండల సర్వసభ్య సమావేశాన్ని వాయిదా వేస్తున్నట్లు ఎంపీపీ అనురాధ ప్రకటించారు. శుక్రవారం ఉదయం 11గంటలకు మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. అనివార్య కారణాలవల్ల తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి సమావేశానికి హాజరుకాలేదు. కొంతమంది ఆయా గ్రామాల ఎంపీ టీసీలు సమావేశాన్ని వచ్చేనెల రెండో తేదీన నిర్వహించాలని ఎంపీపీని కోరారు.ఎంపీటీసీల కోరిక మేరకు జూలై రెండున ఉదయం 11 గంటలకు తిరిగి మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించాలని ఎంపీపీ ప్రకటించారు. ఇదిలా ఉండగా సమావేశానికి చాలా తక్కువ మంది అధికారులు హాజరుకావడంతో ఎంపీపీ అసహనం వ్యక్తం చేశారు. మూడు నెలలకోసారి జరిగే మండల సర్వసభ్య సమావేశానికి కూడా అధికారులు సకాలంలో హాజరుకాకపోతే ఎలా అన్ని ప్రశ్నించారు.అధికారులు పద్ధతి మార్చుకోవాలని తదుపరి తేదీల్లో నిర్వహించే సమా వేశానికి అన్ని శాఖల అధికారులు సకాలంలో హాజరై సభ్యులు అడిగే ప్రశ్నలు, సమస్యలకు బాధ్యతగా సమాధానం చెప్పాలని,పూర్తి నివేదికలతో సమావేశానికి హాజరుకావాలని ఎంపీపీ అనురాధ ఆదేశించారు.కార్యక్రమంలో మండల జడ్పీటీసీ ధారాసింగ్,వైస్ ఎంపీపీ మధు లత, ఎంపీడీవో జర్నప్ప, ఎమ్మార్వో కె.కిషన్,ఎంపీటీసీలు లొంక నీలు విమలాబాయి, మండల కోఆప్షన్ సభ్యుడు నసీరొద్దీన్, సీడీపీవో శ్రీలక్ష్మి, సూపర్ వైజర్ రాణి పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాల ఆకస్మిక తనిఖీ



గోపాల్‌పూర్ అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన అనంతరం విద్యార్థులతో తాండూరు సీడీపీవో శ్రీలక్ష్మీ

పెద్దేముల్, జూన్ 28: అంగన్‌వాడీ చిన్నారులకు విద్యను నేర్పించడంతోపాటు సమయానికి పౌష్టికాహారాన్ని క్రమం తప్పకుండా అందించాలని తాండూరు సీడీపీవో శ్రీలక్ష్మి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని కందనెల్లి తండా, గాజీపూర్, గోపాల్‌పూర్, తట్టేపల్లి, తట్టేపల్లి తండా గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆహార పదార్థాలు, సెంటర్ల పలు రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్‌వాడీ టీచర్లు ప్రతి రోజూ కేంద్రాల్లో చిన్నారులతో ప్రాథమిక విద్యకు సంబంధించిన అన్ని రకాల కార్యకలాపాలను,కృత్యాలను చేయించాలన్నారు. ప్రాథమిక విద్యలో భాగంగా చిన్నారులకు ప్రీప్రైమరీ స్కూల్ యాక్టివిటీలను చేయించడంతో పాటు ఇటీవల అంగన్‌వాడీ టీచర్లకు ఇచ్చిన శిక్షణలో ఉన్న అంశాలను తరగతి గదుల్లో అను వదింపు చేయాలని ఆదేశించారు. ఆమె వెంట పెద్దేముల్ క్లస్టర్ అంగన్‌వాడీ సూపర్ వైజర్ రాణి,అంగన్‌వాడీ టీచర్లు బేబి, జహంగీర్ బేగం, లలిత, బాలమణి, రేణుక ఉన్నారు.



యాలాల, జూన్28: ఫైలేరియా వ్యాధిగ్రస్తులు ఎంఎండీపీ కిట్లను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఉప వైద్యాధికారి డా.రవీంద్రయాదవ్ అన్నారు. శుక్రవారం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలు తీరుపై వైద్య సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. అనంతరం ఫైలేరియా వ్యాధిగ్రస్తులు ఎంఎండీపీ కిట్లను మండల వైద్యాధికారిణి అనూష, సామాజిక ఆరోగ్య అధికారి చంద్రశేఖర్‌తో కలసి పంపిణీ చేశారు.

# ఉపాధ్యాయులే సమాజ మార్గదర్శకులు

**• పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి • విద్యాభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తున్నది**

కులకచర్ల, జూన్ 28 : సమాజంలో గురువు పాత్ర మహోన్నతమైనదని పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం కులకచర్ల మండల పరిధిలోని బండవెల్కిచర్ల ఉన్నత పాఠశాలలో ఉద్యోగ విరమణ పొందిన ఉపాధ్యాయుడు పరంధాములును ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురువు అంటే సమాజమార్గ నిర్దేశకులని వారి చూపిన మార్గంలోనే సమా జం నడుస్తుందని తెలిపారు. తల్లిదండ్రుల తరువాత స్థానం గురువుదేనన్నారు. అలాంటి గురువులు తమ విధి నిర్వహణలో విద్యార్థులను తీర్చిదిద్ది ఉన్నత స్థాయికి చేరుకునేందుకు బాటలువేస్తున్నారన్నారు. విద్యార్థుల అభివృద్ధికి కృషి చేసే ఉపాధ్యాయులను విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు కూడా ఎప్పు డూ గుర్తు పెట్టుకుంటారన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు నాణ్యమైన బోధనను అందించాలన్నారు. విద్యాభివృద్ధి కోసం ప్రభుత్వం చర్యలు తీసుకుం టుందన్నారు. పాఠశాలలను అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు అమ్మ ఆదర్శ పాఠశాలల ద్వారా చర్యలు తీసుకుందని తెలిపారు. గ్రామాల్లో ప్రతి ప్రభుత్వ పాఠశాలకు తమ పిల్లలను పంపించేలా విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని తెలిపారు. అనంతరం పలువురు పీఆర్టీయూ రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు, ఉపాధ్యాయులు పరంధాములు సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కులకచర్ల ఎంపీపీ సత్యహరిశ్చంద్ర, కులకచర్ల ఎంఈవో అబీబ్ హైమద్, పరిగి ఎంఈవో హరిశ్చందర్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కరణం ప్రహ్లాదరావు, డీసీసీ జిల్లా ఉపాధ్యక్షుడు భీంరెడ్డి, బండవెల్కిచర్ల గ్రామ ఎంపీటీసీ జ్యోతి శ్రీనివాస్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ అలవేణి, పీఆర్టీయూ పత్రికా సంపాదకులు ఇన్నారెడ్డి, కృష్ణారెడ్డి, జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి అమర్‌నాథ్, మండల అధ్యక్షుడు వెంకటేశ్, గౌరవ అధ్యక్షుడు రాఘు వేందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి బస్వరాజ్, రాష్ట్ర బాధ్యులు పెంటయ్య, తవుర్యా, సతీశ్, మాజీ అధ్యక్షుడులు భాస్కర్, హన్మంతు, వేణుగోపాల్, రాకేశ్, జిల్లా బాధ్యులు శేఖర్, తిరుపతిరెడ్డి, అపర్ణా, సంతోశ్, భాస్కరయోగి, పీఆర్టీయూ నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



ఉద్యోగ విరమణ పొందిన ఉపాధ్యాయుడు పరంధాములును సన్మానిస్తున్న పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి

# సమస్యలను పరిష్కరించాలి

**మండల సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ చంద్రకళ**

వికారాబాద్, జూన్ 28 : గ్రామాల్లో నెలకొన్న సమస్యలు త్వరగా పరిష్కరించాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరవేసేందుకు సర్వసభ్య సమావేశాలు ఎంతగానో ఉపయోగపడు తాయని వికారాబాద్ మండల పరిషత్ అధ్యక్షురాలు చంద్రకళ అన్నారు. శుక్రవారం వికారా బాద్ పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలోని రవీంద్ర మండపంలో మండల సర్వ సభ్య సమావేశాన్ని ఎంపీపీ అధ్యక్షతన నిర్వహించారు. ఎంపీటీసీల పదవీ కాలం ముగుస్తుం డడంతో మండల సర్వ సభ్య సమావేశం ఇదే చివరిది. ఎంపీపీ వివిధ శాఖలతో సమీక్ష నిర్వ హించారు. పంటలు వేసిన రైతులందరూ పంట నమోదును వ్యవసాయ విస్తీర్ణ అధికారి చేత నమోదు చేసుకోవాలని, లేనిపక్షంలో పంట కొనుగోలు విషయంలో ఇబ్బందులు ఎదుర్కో వాల్సి వస్తుందన్నారు. అలాగే బీడు భూములు ఉన్నవాటికి రైతు భరోసా వచ్చే అవకాశాలు లేవని మండల వ్యవసాయ అధికారి జ్యోతి తెలిపారు. పశువులలో ముద్ద చర్మవ్యాధులను నివారించేందుకు నేటి నుంచి ముద్ద చర్మ నివారణ టీకాలు వేయనున్నట్లు కొత్తగాడి క్లస్టర్ అధికారి ఉష తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాలల్లో భాగంగా వివిధ పాఠశాలలో మౌలిక వస తులు కల్పించడం జరుగుతుందని, విద్యార్థులకు ఏకరూప దుస్తులను పంపిణీ చేశామని ఎంఈవో బాబు సింగ్ తెలిపారు. జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా వికారాబాద్ మండలంలో 7528 కుటుంబాలకు జాబ్ కార్డులు ఉన్నాయని, ఈ సంవత్సరం 4963 కుటుంబాలకు పనులు కల్పించినట్లు ఏపీవో శ్రీనివాస్ తెలిపారు. రైతులకు అవసరమగు డ్రిప్స్ అందుబాటులో ఉన్నాయని, ఆయిల్ ఫామ్ సబ్సిడీ కూడా ఉందని ఉద్యాన శాఖ అధికారి అర్చన అన్నారు.

వికారాబాద్ జడ్పీటీసీ ప్రమోదీనిరెడ్డి మాట్లాడుతూ...అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పని చేస్తే ఏదైనా సాధ్యమన్నారు. అనంతరం వైస్ ఎంపీపీ కొండి రాములు మాట్లాడుతూ అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు తనపై రౌడీ షీటర్ ఓపెన్ చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని, ప్రజల కోసం ఎంత దూరం అయినా వెళ్తామన్నారు. మదన్ పల్లి గ్రామంలో స్మశాన వాటిక లో రేకుల షెడ్స్ వేస్తూ కబ్జా చేసేందుకు పూనుకుంటున్నారని తహసీల్దార్ దృష్టికి తీసుకువెళ్లారు. మదన్ పల్లి గ్రామంలో గుడి, ఫారెస్ట్ భూములలో ప్రభుత్వం జోక్యం చేసుకొని సమస్య పరిష్కరించాలని కోరారు. సిద్ధులూర్ ఎంపీటీసీ గౌసోద్దీన్ మాట్లాడుతూ గ్రామాలను అభివృద్ధి చేద్దామంటే అధికారులు అడ్డుపడుతు న్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సిద్దలూరు గ్రామంలో పనులు చేసేందుకు తీర్మానాలు ఇచ్చేందుకు ప్రత్యేక అధికారి రాజేందర్ రెడ్డి ఇబ్బందులకు గురి చేస్తున్నారని, ఆయన పై చర్యలు తీసుకోవాలని ఎంపీపీ ని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వినయ్ కుమార్, సూపరింటెండెంట్ చెన్నారెడ్డి, ఆయా గ్రామాల ఎంపీటీసీలు, ప్రత్యేకాధికారులు, పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ చంద్రకళ



పెద్దేముల్, జూన్ 28: మండల పరిధిలోని ఆయా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల కోసం రెండో విడత ఏకరూప దుస్తులు (యూనిఫామ్) విద్యా వనరుల కేంద్రానికి(ఎంఆర్‌సీ) చేరుకున్నట్లు మండల ఇన్‌చార్జి ఎంఈవో వెంకటయ్య గౌడ్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ మండల పరిధిలో ఉన్న 61 పాఠశాలల్లో చదువుతున్న 4,884 మంది విద్యార్థులకుగాను ఏకరూప దుస్తులను కుట్టించడానికి కావాల్సిన క్లాత్ ఆయా పాఠశాలల విద్యార్థుల సంఖ్య ప్రకారం పెద్దేముల్ ఎంఆర్‌సీ కార్యాలయానికి వచ్చిందన్నారు. త్వరలో ఈ క్లాత్ మండల మహిళా సమాఖ్య పరిధి లో కొనసాగుతున్న కుట్టు మిషన్ కేంద్రాలకు పంపిణీ చేసి ఆయా పాఠశాలల విద్యార్థుల కొలతల మేరకు దుస్తులను కుట్టించి పంపిణీ చేస్తామని ఎంఈవో వెంకటయ్య గౌడ్ తెలిపారు.

### రైతుబంధు పై సూచనలు అందించండి

కొడంగల్, జూన్ 28: రైతుబంధు పథకాన్ని పకడ్బందీగా, పార దర్శకంగా అమలు చేయండం కోసం రైతుల నుంచి సలహాలు, సూచనలు తెలుసుకునేందుకు పీఏసీఎస్‌లో ప్రత్యేకంగా స్పెషల్ జన రల్ బాడీ సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు సీఏసీఎస్ అధ్యక్షుడు కటకం శివకుమార్ తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ డైరెక్టర్ ఆఫ్ కోఆపరేటివ్, రిజిస్ట్రార్ ఆఫ్ కోఆపరేటివ్ సొసైటీస్, హైదరాబాద్ ఆదేశాల మేరకు వచ్చే నెల జులై 2వ తేదీన స్థానిక పీఏసీఎస్ కార్యాలయంలో సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జరిగిందన్నారు. ఇందుకు గాను సొసైటీల అధ్యక్షులు సెక్రెటరీలు, డైరెక్టర్‌లు, సభ్యులు విధిగా సమావేశానికి హాజరు కావా లని కోరారు. సమావేశానికి జిల్లా వ్యవసాయాధికారి, జిల్లా కో ఆపరేటివ్ అధికారులు హాజరు కానున్నట్లు తెలిపారు.

**నేడు పెద్దేముల్‌లో..**

పెద్దేముల్,జూన్ 28 : రైతుబంధుపై ఆయాగ్రామాల రైతుల నుంచి అభిప్రాయాలను సేకరిస్తున్నట్లు పెద్దేముల్ ఎఫ్ఎస్‌సీఎస్ సొసైటీ చైర్మన్ ద్యావరి విష్ణువర్ధన్ రెడ్డి తెలిపారు. శుక్రవారం పెద్దేముల్ రైతు సేవా సహకార సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లా సహకార అధికారి ఈశ్వరయ్య ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని రైతువేదికలో శనివారం ఉదయం 10.30 పెద్దేముల్ రైతు సేవా సహకార సంఘం ఆధ్వర్యంలో రైతు బంధుపై ఆయా గ్రామాల రైతుల నుంచి అభిప్రాయాలను సేకరి స్తామన్నారు. కార్యక్రమానికి ఆయా గ్రామాల రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని అభిప్రాయాలను తెలియజేయాలని కోరారు. సమావేశంలో ఎఫ్ఎస్‌సీఎస్ మేనేజర్ మురళీ గౌడ్ పాల్గొన్నారు.

### రూ.39 వేలకు తైబజార్ వేలం

బొంరాస్‌పేట, జూన్ 28 : బొంరాస్‌పేట మండల కేంద్రంలో ప్రతి ఆదివారం నిర్వహించే సంతకు శుక్రవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో తైబజార్ వేలం నిర్వహించారు. ఈ వేలంపాటలో గ్రామస్తులతో పాటు పలువురు పాల్గొనగా గ్రామానికి చెందిన రవిగౌడ్ రూ.39 వేలకు తైబజార్‌ను దక్కించుకున్నారు. కార్యక్రమంలో ఎంపీవో మహేష్‌కుమార్, డిప్యూటీ తాసిల్దార్ రవి, పంచాయతీ కార్యదర్శులు వెంకటయ్య, రాజేశ్ పాల్గొన్నారు.

## ప్రతిభ కనబరిచిన ఆర్టీసీ ఉద్యోగులకు సన్మానం



సన్మానం పొందిన ఉద్యోగులతో డిపో మేనేజర్ కరుణశ్రీ

పరిగి, జూన్ 28 : లక్షే లక్ష్యం కార్యక్రమంలో భాగంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన టీజీఎస్ ఆర్టీసీ పరిగి డిపో ఉద్యోగులను శుక్రవారం డిపో మేనేజర్ కరుణశ్రీ సన్మానించారు. ఉత్తమ డ్రైవర్లుగా ఎంపికైన రఫీ, మాన్య, టి.రాములు, ఉత్తమ కండక్టర్లు రఘుపతి, వెంకటేశ్వర్లు, విమల, జయమ్మ, వెంకటమ్మలకు డిపో మేనేజర్ అవార్డులు అందజేసి సన్మానించారు. వ్యాస రచన పోటీలో లాజిస్టిక్స్ ఎగ్జిక్యూటివ్ విశ్వనాథ్‌గౌడ్ కూతురు గౌరీప్రియ మొదటి బహుమతి గెలుపొందగా ఆమెకు డిపో మేనేజర్ బహుమతి అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఇన్‌చార్జీ వీరేంద్రనాయక్, ఏఎంఎఫ్ సోమ్లా, సూపరింటెండెంట్ నర్సింగ్‌రావు, కార్గో ఇన్‌చార్జీ విశ్వనాథ్‌గౌడ్, గ్యారేజ్ జనరల్ ఏడీసీ జీవీకే రెడ్డి, వెల్ఫేర్ బోర్డు మెంబర్ రఘుపతి, వి. పార్వతమ్మ, ఉద్యోగులు పాల్గొన్నారు.

### స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఆదేశాలతో బోరు మంజూరు

ధారూరు,జూన్ 28; తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి, వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్ గత ఎన్నికలలో ఇచ్చిన మాట ప్రకారం శుక్రవారం ధారూరు మండల పరిధిలోని గురుదోట్ల గ్రామ పంచాయతీ అనుబంధ గ్రామం ఊరెంటతండాలో బోరు వేయించినట్లు గురుదోట్ల పార్టీ నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో చంద్రయ్య, అనంతయ్య, నర్సింహులు, రాములు వెంకటయ్య తదితరులు ఉన్నారు.

**ఎంపీపీ నిధులతో బోరు**

దోమ, జూన్ 28 : ప్రజల దాహార్తిని తీర్చేందుకు తమవంతు కృషిచేస్తున్నామని అయినాపూర్ ఎంపీటీసీ విజయాంజనేయులు అన్నారు. శుక్రవారం దోమ మండల పరిధిలోని అయినాపూర్ గ్రామ సమీపంలోని చెరువుకట్ట దగ్గర ఉన్నకాలనీకి లక్ష రూపాయల ఎంపీపీ నిధుల ద్వారా బోరును వేయించినట్లు తెలిపారు. బోరుద్వారా కాలనీవాసులకు తాగునీటిని అందించడంతోపాటు స్మశానవాటికకు నీటిని అందించేందుకు కూడా ఉపయోగపడుతుందని తెలిపారు.

# అధికారుల బాధ్యత మరింత పెరిగింది

కొడంగల్, జూన్ 28: ప్రజా ప్రతినిధుల పదవీకాలం ముగియడంతో అధికారుల బాధ్యతలు మరింత పెరిగాయని, ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలను పరిష్కరించాలని ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్ తెలిపారు. శుక్రవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ముందుగా ఆయా శాఖ అధికారులు గత మూడు నెలలకు సంబంధించిన శాఖల వారీగా అభివృద్ధి నివేదికను వివరించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడు తూ సర్పంచ్‌లు, ఎంపీటీసీల పదవీకాలం ముగియడంతో అధికారులకు బాధ్యతలు కూడా పెరిగాయని పేర్కొన్నారు. ప్రస్తుతం ముఖ్య మంత్రి నియోజకవర్గం కావడం వల్ల అధికారులు పూర్తి అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు మంజూరు అవుతండడంతో వాటిని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకునే విధంగా అధికారులు కృషి చేయాలని సూచించారు. అధికారంలో లేకున్న ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడు సిద్ధంగా ఉంటానని తెలిపారు.ఎంపీపీ పదవీ కాలం ముగియడంతో సమావేశం అనంతరం ఎంపీపీతో పాటు వైస్‌ఎంపీపీ, ఎంపీటీసీలకు మండల కార్యాలయ సిబ్బంది ఘనంగా సన్మానించారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్

అదేవిధంగా మండల పరిధిలోని సర్పంచ్‌లకు ఎంపీపీని సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రహమత్‌ఖాన్, ఎంఈవో రాంరెడ్డితో పాటు మండల పరిధిలోని ఆయా శాఖల అధికారులు, సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవాలి



కులకచర్ల/పరిగి, జూన్ 28 : విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవాలని పరిగి తహసీల్దార్ ఆనందరావు అన్నారు. శుక్రవారం పరిగి పట్టణంలోని బాలికల పాఠశాలలో అంకిత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు బ్యాగులు, మ్యాట్‌లు, చెప్పులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు బ్యాగులు, చెప్పులు మ్యాట్‌లు అందజేస్తున్న అంకిత సంస్థ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో సంస్థ జిల్లా కోఆర్డినేటర్ ప్రకాశ్‌కుమార్, కనకాచారి, జర్నలిస్ట్ ఆంజనేయులు, ఎంఆర్‌సీ శ్రీశైలం పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**WANTED**

★ ప్రముఖ స్వచ్ఛంద సంస్థలో పని చేయడానికి ITI ఫిట్టర్ / ఎలక్ట్రీషియన్ / డిగ్రీ సిబ్బంది కావలెను. వికారాబాద్ / శంకరపల్లి ప్రాంత నివాసులకు ప్రాధాన్యత. రెజ్యూమ్‌తో హాజరవ్వండి. ఇంటర్వ్యూ తేది: 30-06-2024 ఆదివారం ఉ|| 10 గం. నుండి. స్థలం: శ్రీ నవజ్యోతి విద్యాలయం, రామయ్యగూడ రోడ్, వికారాబాద్.
NT-339525

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

## ఉచిత క్యాన్సర్ శిబిరంలో 81మంది మహిళలకు పరీక్షలు



ధారూరు, జూన్ 28: ఉచిత క్యాన్సర్ నిర్ధారణ వైద్య శిబిరానికి మంచి స్పందన లభించిందని సత్యసాయి గ్రామీణ సార్వజనిక కేంద్రం అధ్యక్షుడు జగదీశ్వర్ సింగ్ ఠాగూర్, ప్రధాన కార్య దర్శి ప్రేమ్‌కుమార్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని కెరెల్లి గ్రామంలోని సత్యసాయి గ్రామీణ సార్వజనిక కేంద్రంలో నిర్వహించిన ఉచిత క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ పరీక్షలను 81 మంది చేయించుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఎన్‌జే క్యాన్సర్ హాస్పిటల్ డాక్టర్లు స్వప్న, క్యాంపు కో-ఆర్డినేటర్ సీఎస్ ప్రసాద్, ప్యారా మెడికల్ సిబ్బంది 12మంది, సత్యసాయి సేవా సంస్థల రాష్ట్ర మెడికల్ విభాగం సమన్వయకర్త భాస్కర్ రావు, మాధవీలత, జిల్లా అధ్యక్షుడు జగదీశ్వర్ సింగ్ ఠాగూర్, తాండూర్ కన్వీనర్ వీరేశం గౌడ్, అనంత్‌రెడ్డి, కేరెళ్లి మాజీ సర్పంచ్ నర్సింహారెడ్డి, సిద్దమ్మ, శోభారాణి, జ్యోతి, కమాలక్ష్మి, సునీత, సరిత, షీలా, అనిత, ప్రభావతి, కెరెళ్లి సత్యసాయి సార్వజనిక కేంద్రం సభ్యులు రాజేందర్ రెడ్డి, అనంతయ్య, నర్సింహులు, సాయి, నారాయణ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు.

### రాంగ్‌కాల్ చేసిన వ్యక్తికి రిమాండ్

తాండూరు రూరల్, జూన్ 28 : అమ్మాయితో అసభ్యకరంగా ఫోన్ చాటింగ్ చేసిన ఓ వ్యక్తిని రిమాండ్‌కు తరలించినట్లు కరణ్‌కోట ఎస్సై విఠల్‌రెడ్డి తెలిపారు. తాండూరు మండలంలోని ఓ గ్రామానికి చెందిన అమ్మాయి (17) ఫోన్ నుంచి ఓ నంబర్‌కు మిస్సింగ్ కాల్ వెళ్లింది. ఈ నంబర్‌తో ఆంధ్రప్రదేశ్, ఒంగోల్‌కు చెందిన శ్రీనివాస్ తరచూ అమ్మాయి నంబర్‌కు అసభ్యరకమైన చాటింగ్ చేశాడు. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు. నిందితుడు శ్రీనివాస్‌ను పట్టుకొని శుక్రవారం రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

### జూలై ఒకటిన వేలంపాట

పెద్దేముల్, జూన్ 28 : 2024-25 ఆర్థిక సంవత్సరానికిగాను పెద్దేముల్ గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న రెండు షెటర్లు, తైబజారుకు, మంచినీటి ఫిల్టర్‌లకు జులై 1వ తేదీ సోమవారం గ్రామ పంచాయతీ ఆవరణలో అద్దెకు ఇవ్వడానికి వేలం పాటను నిర్వహించనున్నట్లు గ్రామ పంచాయతీ కార్యదర్శి చంద్రప్ప శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
Telangana Today
FOR LOCAL TO GLOBAL NEWS
పుట్టినరోజు, పదవీ విరమణ, వార్షికోత్సవ శుభాకాంక్షలు,
వర్ధంతి, జయంతి, లీగల్ నోటీసులు
మరియు ఇతర ప్రకటనల కొరకు
ఈ దిగువ తెలిపిన నెంబర్లపై సంప్రదించగలరు.
ప్రకటనల విభాగం సెల్: 80966 77655
వికారాబాద్/పరిగి/ శంకర్‌పల్లి, తాండూర్/కొడంగల్ } 80966 77668
ఇబ్రహీంపట్నం/మహేశ్వరం : 80966 77962